క్లుప్తంగా

కారిచెరువు ఆక్రమణలపై దర్యాప్తు



ఆక్రమణలకు గురైన బాలిగాం కారిచెరువు

మందస: మండలంలోని బాలిగాం పంచాయతీలో కారిచెరువు ఆక్రమణలపై శనివారం అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. ఎప్పటి నుంచో చెరువు ఆక్రమణలకు గురికావడంతో రైతులు, స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేశారు. నామమాత్రంగా స్పందిస్తుండడంతో హైకోర్టులో ప్రజావ్యాజ్యం దాఖలు చేశారు. దీంతో అధికారులు కదిలారు. తహసీల్దార్ ఆదేశాల మేరకు వీఆర్వో శిస్టు రామచంద్ర, పంచాయతీ కార్యదర్శి కల్పన, విలేజ్ సర్వేయర్ బాలరాజు చెరువును పరిశీలించారు. క్షేత్ర స్థాయిలో సర్వే చేయడానికి ముళ్లపొదలు, పిచ్చిమొక్కలు ఆటంకంగా మారాయని, ఈ పరిస్థితుల్లో జేసీబీ, ట్రాక్టర్లను రైతులే ఏర్పాటు చేసుకోవాలని దర్యాప్తు సిబ్బంది చెప్పడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆక్రమణలు తొలగించాల్సిన అధికారులు సాకులు చెబుతున్నారని మండిపడ్డారు. జిల్లా కలెక్టర్ స్పందించి, ఆక్రమణలు తొలగించి న్యాయం చేయాలని ఆయకట్టు రైతులు గున్న నారాయణ, గున్న తిరుపతిరావు, గున్న సద్గుణరావు, బొంగి ఆదినారయణ, మార్పు గోపికృష్ణ తదితరులు కోరారు.

మంత్రి ధర్మాన పరామర్శ



రామారావు కుటుంబాన్ని పరామర్శిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

కోటబొమ్మాళి: మండలంలోని శ్రీజగన్నాథపురం పంచాయతీ గోదావరిపేటకు చెందిన దుంపల రామారావు తల్లి సావిత్రమ్మ ఇటీవల మరణించడంతో ఆమె కుటుంబాన్ని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు శనివారం పరామర్శించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, వైఎస్సార్ సీపీ కన్వీనర్ నూక సత్యరాజ్, నాయకులు రోణంకి మల్లయ్య, అన్నెపు రామారావు, పేడాడ వెంకటరావు, సర్పంచ్ మెండ తాత, ఫీల్డ్ అసిస్టెంట్ సోమేశ్వరరావు పాల్గొన్నారు.

ఏకాగ్రతతో డ్రైవింగ్ చేయాలి



మాట్లాడుతున్న ఎంవీఐ సంజీవరావు

టెక్కలి: డ్రైవర్లు, వాహనచోదకులు ఏకాగ్రతతో డ్రైవింగ్ చేస్తే ఎటువంటి ప్రమాదాలు జరగవని టెక్కలి మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ డి.సంజీవరావు సూచించారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా శనివారం టెక్కలి ప్రజా రవాణా డిపోలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని సిబ్బందికి సలహాలు, సూచనలు అందజేశారు. రోడ్డు ప్రమాదాల వల్ల కలిగే నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని వాహనాలు నడపాలన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ ఎన్.శ్రీనివాసరావు, సిబ్బంది బి.ఎస్.ఎస్.మూర్తి, రామారావు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

క్రికెట్ కిట్లు పంపిణీ



కిట్లు అందజేస్తున్న ఎంపీపీ శ్రీరామమూర్తి

నందిగాం: ఆడుదాం ఆంధ్రలో భాగంగా మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ చూపి నియోజకవర్గ స్థాయికి ఎంపికైన క్రికెట్ క్రీడాకారులకు ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి శనివారం కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలస్థాయిలో రాణించినట్లే నియోజకవర్గ స్థాయిలో ఉత్తమంగా రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజారావు, పంచాయతీ కార్యదర్శి ఈగల లక్ష్మణరావు, కణితి నారాయణమూర్తి, అంబోడి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం



సూదికొండలో బోరు బాగు చేయిస్తున్న నాయకులు

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని 19 వార్డు సూదికొండ, అంబేడ్కర్ నగర్‌లో పవర్ బోర్ మోటారు పాడైపోవడంతో వార్డు కౌన్సలర్ శిష్టు బృందావతి సొంత నిధులతో శనివారం బాగు చేయించారు. కొన్ని రోజులుగా నీరు రాక స్థానికులు ఇబ్బందులు పడ్డారు. విషయం తెలియడంతో మరమ్మతులు చేయించి తాగునీటి సమస్య పరిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధికార ప్రతినిధి శిష్టు గోపి తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీలో..

సరికొత్త అధ్యాయం



టెక్కలి మండలం మారుమూల సవరగోపాలపురం గిరిజన గ్రామంలో ఇంటి వద్దకే పింఛన్ అందజేస్తున్న గ్రామ వలంటీర్

టెక్కలి నియోజకవర్గంలో పింఛన్లు

మండలం	పింఛన్‌దారులు	ప్రతి నెలా చెల్లిస్తున్న సొమ్ము
టెక్కలి	10,451	రూ.3,09,13,000
కోటబొమ్మాళి	11,568	రూ.3,37,10,500
సంతబొమ్మాళి	11,608	రూ.3,39,46,000
నందిగాం	9,954	రూ.2,84,8,500



- ఇంటి వద్దకే పింఛన్లు అందిస్తున్న జగనన్న ప్రభుత్వం
- రోజుల తరబడి నిరీక్షణకు చెక్ పెట్టిన వైనం
- రూ.3వేల పెంపుపై సర్వత్రా హర్షం

టెక్కలి: గత ప్రభుత్వ హయాంలో పింఛన్ల ప్రక్రియ ప్రహసనంగా ఉండేది. కిలోమీటర్ల దూరం నడక... రోజుల తరబడి నిరీక్షణ..పింఛన్ వస్తుందో లేదోనన్న భయాందోళనతో వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు ఇబ్బందులు పడేవారు. అయితే ఇదంతా గతం. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రాత్మక ఆలోచనతో ప్రతి నెలా ఒకటో తేదీన తెల్లవారింటికే గ్రామ వలంటీర్లు లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్ అందజేస్తున్నారు.

గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సరికొత్త అధ్యాయానికి తెరతీశారు. మేఘవరం, నరసింగపల్లి, ముఖలింగాపురం, లింగాలవలస పంచాయతీలతో పాటు శివారుగా ఉన్న గిరిజన గ్రామాల లబ్ధిదారులకు ఈ విధానం ఎంతగానో లబ్ధి చేకూర్చుతోంది.

3 కిలోమీటర్లు వెళ్లాల్సి వచ్చేది



గత ప్రభుత్వం వరకు మా ఊరి నుంచి మూడు కిలోమీటర్ల దూరంలోని లింగాలవలస పంచాయతీకి వెళ్లి పింఛన్ అందుకునేవాళ్లం.ఆటోపై వెళ్లి కళ్లుకాయలు కాసేలా ఎదురుచూడాల్సి వచ్చేది. ఇప్పుడు ఒకటో తేదీ రాగానే వలంటీర్ మా ఇంటికే వచ్చి పింఛన్ ఇస్తున్నారు.

– అగదల కరువమ్మ, పింఛన్ లబ్ధిదారు, సన్యాసిపేట, లింగాలవలస పంచాయతీ

ఇబ్బందులు తప్పాయి..



గతంలోమా ఊరు నుంచి సీతాపురం, మేఘవరం వెళ్లి పింఛన్ అందుకునేవాళ్లం. ఆటోలో 6 కిలోమీటర్ల ప్రయాణం చేసి గంటల తరబడి ఉంటే అధికారి వచ్చి పింఛన్ అందించేవారు. ఇప్పుడు మా జగన్‌బాబు దయ వల్ల ఇంటి దగ్గరకే వచ్చి పింఛన్ అందిస్తున్నారు.

– నువ్వుగుడ్డి పోలమ్మ, పింఛన్ లబ్ధిదారు, నువ్వుగుడ్డి, మేఘవరం పంచాయతీ

క్రీడల్లో జాతీయ స్థాయిలో రాణించాలి



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

ఇచ్ఛాపురం/రూరల్: గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆడుదాం-ఆంధ్రా కార్యక్రమం ద్వారా వందలాది మంది క్రీడాకారులకు చక్కని అవకాశం కల్పించారని ఎంపీపీ బోర పుష్ప అన్నారు. ఇచ్ఛాపురంలోని రాజావారి మైదానంలో పదిహేను రోజులుగా జరుగుతున్న మండల స్థాయి క్రీడా పోటీలు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా నియోజకవర్గ స్థాయికి ఎంపికైన క్రీడా జట్లకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, ఎంపీడీఓ కె.రామారావు, కమిషనర్ ఎస్.రమేష్, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ పి.రాజశేఖరరెడ్డి, వైస్ చైర్‌పర్సన్ లాభాల స్వర్ణమణి, వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి, కౌన్సిలర్ బచ్చు జగన్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆశి పురుషోత్తమ రెడ్డి, కారంగి మోహనరావు, దక్కత నూకయ్యరెడ్డి, రంగాల జానీ, బుద్ధ కళ్యాణ్, పీడీ పద్మనాభంరెడ్డి పాల్గొన్నారు.

మండలస్థాయి విజేతలు వీరే: కబడ్డీ(పురుషులు) బూర్జపాడు, కబడ్డీ(మహిళలు) బూర్జపాడు, ఖోఖో(పురుషులు) బూర్జపాడు, ఖోఖో(మహిళలు) రత్తకన్న, బ్యాడ్మింటన్(పురుషులు) కార్జీ వీధి, బ్యాడ్మింటన్(మహిళలు) బెల్లుపడ కాలనీ, వాలీబాల్(పురుషులు) ధర్మపురం, వాలీబాల్(మహిళలు) అరకబద్ర.

లింగ వివక్షను అరికట్టాలి



మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి ప్రసన్నలత

కోటబొమ్మాళి: లింగవివక్ష నివారణ అందరి బాధ్యతని కోటబొమ్మాళి కోర్టు జూనియర్ సివిల్ జడ్జి బి.ఎం.ఆర్.ప్రసన్నలత అన్నారు. శనివారం కోటబొమ్మాళి మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయం మహిళా కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లకు లింగ వివక్ష నివారణ, మహిళా రక్షణ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళల చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ బి.రామారావు, ఐసీడీఎస్ పీఓ హైమావతి, మండల ప్రత్యేక ఆహ్వానితులు రోణంకి మల్లయ్య, న్యాయవాదులు పి.అర్జునరావు, వి.అప్పలనాయుడు పాల్గొన్నారు.

నేడు కంచిలిలో వైఎస్సార్ సీపీ సమావేశం

కంచిలి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 25న భీమిలిలో సమావేశం జరగనున్న సందర్భంగా ఇచ్ఛాపురం నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున పార్టీ క్యాడర్ హాజరు కావడానికి సన్నాహక సమావేశాన్ని కంచిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో ఆదివారం మధ్యాహ్నం 2.30 గంటలకు నిర్వహించనున్నట్లు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పిరియా విజయ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ క్యాడర్ అంతా తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

శోభాయాత్ర విజయవంతం చేయాలి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, తదితరులు

సోంపేట: అయోధ్యలో రామమందిరం ప్రతిష్టాపన మహోత్సవం పురస్కరించుకుని ఈ నెల 22న సోంపేటలో నిర్వహించనున్న శోభాయాత్రను విజయవంతం చేయాలని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ పిలుపునిచ్చారు. మండల పరిషత్ కార్యాలయంలో సోంపేట పంచాయతీ సర్పంచ్, పాలకవర్గ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాలను ఆవిష్కరించారు. సాయంత్రం 3 గంటలకు కళాసీ సంఘ భవనం నుంచి సోంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు నిర్వహించనున్న శోభాయాత్రలో సోంపేట, పరిసర గ్రామాల భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఈఓ వరప్రసాద్, నగిరి శరత్, పాడుగు కామేష్, మల్లా వెంకటరమణ, తోట ఢిల్లీరావు, డి.శ్రీను పాల్గొన్నారు.

మృతుని కుటుంబాలకు పరామర్శ



మృతుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎంపీపీ దేవదాస్‌రెడ్డి



లక్ష్మీనారాయణను పరామర్శిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



సున్నాడలో చింతాడ కుటుంబాన్ని పరామర్శిస్తున్న నాయకులు

కంచిలి: మండలంలోని బూరగాం గ్రామానికి చెందిన బుద్ధ మాధవరావు(82), గుజ్జు కాంతమ్మ(65) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. వారి కుటుంబాలను ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి శనివారం పరామర్శించారు. మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, జేసీఎస్ కన్వీనర్ కొణపల సురేష్, నాయకులు మడ్డు వెంకటరావు, మద్దిల భీమారావు, బొట్ట చిన్నారావు, తిప్పన దూర్వాసులు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: బిర్లాంగికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు, మాజీ సర్పంచ్ బాకి లక్ష్మీనారాయణ కుటుంబాన్ని మండల వైఎస్సార్‌సీపీ నాయకులు పరామర్శించారు. లక్ష్మీనారాయణ కుమార్తె అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎంపీపీ బోర పుష్ప, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావురెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు కారంగి మోహనరావు, దకకత నూకయ్యరెడ్డి, దువ్వు వివేకానంద రెడ్డి, ఉప్పాడ రాజారెడ్డి, ఇసురు తులసీరాం, చిరంజీవి, రంగాల జానీ, రాపంత్ని చిట్టిబాబు, ఆశి పురుషోత్తమరెడ్డిలు పరామర్శించారు.

కాశీబుగ్గ: పలాస మండలం సున్నాడ గ్రామానికి చెందిన మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు చింతాడ మాధవరావు కుటుంబాన్ని నాయకులు పరామర్శించారు. ఆయన తండ్రి మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ చింతాడ లోకనాథం ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ సందర్భంగా పలాస జెడ్పీటీసీ సభ్యులు రతనాలు ధనరాజు, పీఏసీఎస్ డైరెక్టర్ మడియా వాసు, మామిడిమెట్టు సర్పంచ్ గేదెల సూర్య, రెంటికోట సర్పంచ్ తిరుమలరావు, నాయకులు వంకల కూర్మారావు, మహేశ్వరరావు, గురుదాసుపురం పంచాయతీ నాయకులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

సంగీత విద్వాంసునికి స్వర నీరాజనం



రాళో విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు, శిష్యులు

ఇచ్ఛాపురం రూరల్: ఇచ్ఛాపురం నియోజకవర్గంతో పాటు చీకటి ఒడిశా ప్రాంతంలో వందలాది మందిని సంగీత కళాకారులుగా తీర్చిదిద్దిన కొఠారీ గ్రామవాసి, ప్రముఖ సంగీత కళాకారుడు రామచంద్రరాళో 11వ వర్ధంతి కార్యక్రమం శనివారం ఆయన స్వగ్రామంలో ఘనంగా నిర్వహించారు. శిష్య బృందం హాజరై రాళో విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, ఏఎంసీ చైర్మన్ నూతలపాటి బాబూరావు, సర్పంచ్ దుక్క ధనలక్ష్మి, వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి, వైఎస్సార్‌సీపీ నేతలు ఇప్పిలి కృష్ణారావు, కారంగి మోహనరావు, దక్కత నూకయ్య రెడ్డి, సంగీత కళాకారులు పండి దేవేంద్ర, తిప్పన ధనుంజయరెడ్డి, దుక్క ఆనంద్, చలపరాయి వినోద్, ఫి.ధనవతి, కొప్పల హేమంత్ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

వ్యక్తి అదృశ్యం



కొన్న సోమేశ్వరరావు

నందిగాం: మండల కేంద్రమైన నందిగాంకు చెందిన కొన్న సోమేశ్వరరావు(53) ఈ నెల 17 నుంచి కనిపించడంలేదు. ముక్కనువ రోజు ఉదయం 8 గంటలకు ఇంటి నుంచి బజారుకు వెళ్లి ఇంత వరకు తిరిగి ఇంటికి రాలేదని, చుట్టపక్కలగ్రామాల్లో వాకబు చేసినా ఆచూకీ లభించలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసులకు సైతం సమాచారం అందించామని, ఆచూకీ తెలిస్తే 8247649962 నెంబరుకు తెలియజేయాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో ఈ నెల 21న ఉదయం 10.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ కోత విధిస్తున్నట్లు పలాస ఈఆర్‌ఓ కార్యాలయం నుంచి ప్రకటన విడుదలైంది. కేటీ రోడ్డు విద్యుత్ లైన్లు అభివృద్ధిలో భాగంగా కాశీబుగ్గ కేటీ రోడ్డులో హరిశంకర్ సినిమాహాల్ నుంచి బీఎస్ఎన్ఎల్ ఆఫీస్ వరకు, ఆంధ్రా బ్యాంక్ లైన్స్ మహారాణీ పేట, న్యూకాలనీ, పోలీస్‌స్టేషన్ స్ట్రీట్, ఫిష్ మార్కెట్, గాంధీనగర్, గున్నేశ్వరనగర్, డాక్టర్ బాలకృష్ణ హాస్పిటల్ రోడ్, మల్లేశ్వర హాస్పిటల్ రోడ్డు, తిలక్‌నగర్, ఎస్ఎండీ పార్లర్ వెనుక రోడ్డు, ఆర్‌కే పోలీస్ కాలనీలో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

నందిగాం: మండలంలోని దీనబంధుపురం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. కల్లాడకు చెందిన రుంకు గణపతి బైక్ మెకానిక్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తుంటాడు. దీనబంధుపురంలో బైక్ పంక్చర్ వేసేందుకు వెళ్తుండగా కరజాడ దాటాక ఎదురుగా వచ్చిన మరో బైక్ ఢీ కొట్టింది. ఈ ఘటనలో గణపతికి కాలు విరగడంతో పాటు పక్కటెముకలకు గాయాలయ్యాయి. పలాసలో ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

వేరుశనగలో తెగుళ్లపై అవగాహన



వేరుశనగ పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు


కోటబొమ్మాళి: మండలంలోని యలమంచిలిలో టెక్కలి వ్యవసాయశాఖ ఏడీ బి.వి.తిరుమలరావు, కోటబొమ్మాళి ఏఓ ఎస్.గోవిందరావు శనివారం పర్యటించారు. వేరుశనగ పంటలను ఆశిస్తున్న వేరుకుళ్లు తెగులు(కాలర్ రాకెట్) నివారణా చర్యపై రైతులకు అవగాహన కల్పించారు. దీని నివారణకు ఎకరాకు డైపతీన్ ఎం 45 పురుగుల మందు 400 గ్రాము లు, ఇమామెక్టిన్ బెంజిమేట్ 100 గ్రాములును పిచికారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో రైతు సమాఖ్య జిల్లా సభ్యుడు కవిటి రామరాజు, సర్పంచ్ కె.అమ్ములు పాల్గొన్నారు.

ప్రశాంతంగా నవోదయ పరీక్ష

టెక్కలి: నవోదయ ప్రవేశాలకు సంబంధించి శనివారం పట్టణంలో నిర్వహించిన పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. టెక్కలి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికోన్నత పాఠశాలల కేంద్రాలకు విద్యార్థులంతా హాజరై పరీక్షలు రాశారు. మండల విద్యాశాఖాధికారి డి.తులసీరెడ్డి పర్యవేక్షించారు.

ఇచ్ఛాపురం: పట్టణంలోని మూడు పరీక్ష కేంద్రాల్లో శనివారం నిర్వహించిన నవోదయ పరీక్షకు 839 మందికి గాను 98 మంది గైర్హాజరయ్యారని సీఎల్‌ఓ (సెంట్రల్ లెవల్ అబ్జర్వర్) అజీస్ తెలిపారు. పరీక్ష కేంద్రాల చీఫ్‌లుగా ఎన్.విశ్వనాథం, తమ్మయ్య, ఎస్.విశ్వనాథం వ్యవహరించారు. కాశీబుగ్గ : కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పలాస హైస్కూల్, కాశీబుగ్గ ఎస్ఎఫ్ఎస్ స్కూల్‌లో శనివారం నిర్వహించిన నవోదయ పరీక్షకు 603 మందికి గాను 519 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈఓ శ్రీనివాసరావు తెలిపారు.

ఉమ్మనాథం మృతి తీరని లోటు



ఉమ్మనాథం చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

మందస: తొలితరం కమ్యూనిస్ట్ నాయకుడు మట్ట ఉమ్మనాథం మృతి ప్రజా పోరాటాలకు తీరని లోటని వామపక్ష నాయకులు అన్నారు. మందస పట్టణంలోని ఉమ్మనాథం స్వగృహానికి శనివాం వెళ్లి చిత్రపటం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకుడు బమ్మిడి ఆనందరావు, సీపీఐఎంఎల్ లిబరేషన్ రాష్ట్రకమిటీ సభ్యుడు బి.వాసుదేవరావు, అఖిల భారత కిసాన్ మహాసభ జిల్లా కన్వీనర్ మద్దిల రామారావు, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు రాపాక చిన్నారావు, జిల్లా నాయకులు వంకల అప్పయ్య, అఖిల భారత ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కన్వీనర్ కోనారి ఈశ్వరి, ట్రేడ్ యూనియన్ నాయకుడు పిన్నింటి నాగేశ్వరరావు, మామిడి కోదండరావు తదితరులు పాల్గొన్నారు.

భీమిలి సభకు తరలిరండి



సమావేశంలో పాల్గొన్న మంత్రి సీదిరి అప్పలరాజు, మున్సిపల్ చైర్మన్ గిరిబాబు, పేరాడ తిలక్

కాశీబుగ్గ: వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో గెలిపే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ముందుకు సాగుతోందని, అందులో భాగంగా ఉత్తరాంధ్ర నుంచి ఎన్నికల శంఖారావం పూరించనుందని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. శనివారం పలాసలోని మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద పలాస నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 25న భీమిలిలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సంక్షేమం అభివృద్ధి రెండు కళ్లుగా భావిస్తూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని చెప్పారు. అనంతరం వైఎస్సార్ సీపీ శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్‌ను పరిచయం చేశారు. కార్యక్రమంలో పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం చైర్మన్ బల్ల గిరిబాబు, పలాస ఏఎంసీ చైర్మన్ పి.వి.సతీష్, వైఎస్సార్ సీపీ సీనియర్ నేత హనుమంతు వెంకటరావు దొర, పలాస ఎంపీపీ ఉంగ ప్రవీణ, పలాస పీఏసీఎస్ అధ్యక్షుడు పైల వెంకటరావు, మందస ఎంపీపీ డొక్కరి దానయ్య, బాలిగాం పీఏసీఎస్ అధ్యక్షుడు సాౖర ఢిల్లీరావు, ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, వజ్రపుకొత్తూరు పీఏసీఎస్ అధ్యక్షుడు దువ్వాడ మధు, జెడ్పీవైస్ చైర్‌పర్సన్ పాలిన శ్రావణి శ్రీనివాస్, పలాస మండల అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు, సనపల సింహాచలం, బోర బుజ్జి, మీసాల సురేష్‌బాబు, శిష్టు గోపి, ఎం.హరినారాయణ, సుమలత తదితరులు పాల్గొన్నారు.

'అంబేడ్కర్ నీడను తాకే అర్హత టీడీపీకి లేదు'



సమావేశంలో మాట్లాడుతున్న రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ లోకేశ్వరరావు, ఎంపీపీ పుష్ప

ఇచ్ఛాపురం రూరల్: సామాజిక న్యాయానికి నిలువెత్తు రూపం డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహం నీడను సైతం తాకే అర్హత రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి లేదని రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, ఎంపీపీ బోర పుష్ప అన్నారు. శనివారం ఇచ్ఛాపురంలో వారు విలేకరులతో విజయవాడలో 206 అడుగుల కాంస్య విగ్రహావిష్కరణ చేసిన సమయంలో పచ్చ మీడియా కనీసం లైవ్ ఇవ్వకపోగా, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై అనుచితంగా వార్తలు రాయడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో 20 ఎకరాల్లో అంబేడ్కర్ విగ్రహాన్ని నెలకొల్పుతామంటూ గ్రాఫిక్స్‌తో మోసగించారని, టీడీపీ ప్రభుత్వం వచ్చాక అంబేడ్కర్ విగ్రహాన్ని కూల్చేస్తామంటూ టీడీపీ నేత ధూళిపాళ్ల నరేంద్ర వ్యాఖ్యానించడం సిగ్గుచేటని పేర్కొన్నారు. అంబేడ్కర్ ఆలోచ విధానంతో పరిపాలన సాగిస్తున్న ఒకేఒక్క ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు దువ్వు వివేకానందరెడ్డి, దున్న గురుమూర్తి, జేసీఎస్ కన్వీనర్ ఆశి పురుషోత్తమరెడ్డి, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, మాజీ జెడ్పీటీసీ దక్కత నూకయ్యరెడ్డి, వైసీపీ నాయకులు చాట్ల లోహిదాసురెడ్డి, రాంపత్ని చిట్టిబాబు, రంగాల జానీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యం



మండలంలో పర్యటిస్తున్న పేరాడ తిలక్, దువ్వాడ శ్రీనివాస్

సంతబొమ్మాళి: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో శ్రీకాకుళం ఎంపీ, టెక్కలి ఎమ్మెల్యే సీట్లు గెలిపించుకొని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా ఇద్దామని వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్, టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం సంతబొమ్మాళి మండలం భావనపాడు, మర్రిపాడు, నౌపడ, మూలపేట, కె.లింగూడు, మేఘవరం పంచాయతీల్లో పర్యటించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులను కలిసి పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. మూలపేట పోర్టు జిల్లాకే తలమానికమని, ఈ ప్రాంతమంతా పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పిలక రవికుమార్‌రెడ్డి, పి.రాజశేఖర్, మార్పు నాగభూషణరావు, ఎన్ని మన్మధరావు, కోత సతీష్, జె.దశరథ, ఆర్.రామిరెడ్డి, అంగ జనార్దన్, ఎర్ర చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.